# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 28, డిసెంబర్ 2024 పేజీలు - 8


# ఊంజల్ సేవా ఉత్సవం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్య విమాన గోపురానికి బంగారు తాపడం నిమిత్తం నరసింహారెడ్డి రమాదేవి దంపతులు ఎల్బీనగర్ వాస్తవ్యులు 5 లక్షల రూపాయలు విరాళం ఆలయ అధికారులకు సమర్పించినారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

వివరాలు 8లో

# మాకు జీతాలు ఇవ్వండి సారు....



## మెప్మా రీసోర్సు పర్సన్ ఉద్యోగుల వేడుకోలు

## 7నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు..

తిరుమలగిరి డిసెంబర్ మేజర్ న్యూస్;- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళా సంఘాలకు చేరేందుకు కృషి చేస్తున్న మెప్మా రీసోర్సు పర్సన్లు ఆకలితో అలమటిస్తున్నారు. మెప్మా తిరుమలగిరి మున్సిపాలిటి సంయుక్త ఆద్వర్యంలో 15 మంది ఆర్పిలు పనిచేస్తునాన్నరు. వీరు మహిళా సమాఖ్యలకు, ప్రభుత్వ పథకాలపై అవగాహణ కల్పించడం ,బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడం వంటి ప్రదాన విధుళతో పాటు ప్రభుత్వానికి చేదోడువాదోడుగా సేవలందిస్తున్నారు. మున్సిపాలిటిలొ దాదాపు 400 సంఘాలు ఉండగా కేవలం 16 మంది ఆర్పిలు మాత్రమే పనిచేస్తున్నారు. వీరు నెలకు 6000 గౌరవవేతనంతో పనిచేస్తున్నారు. వీరికి గత7నెలలుగా జీతాలు అందకపోవడంతో ఆర్పిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పటణ్ణ పేదరిక నిర్మూలనకొరకు మెప్మా సంస్థ ద్వార ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు అభివృద్ది కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,వీటిలొ ముఖ్యంగా ఆర్థికాభివృద్ది ,జీవానోపాధుల మెరుగుదల ,నైపుణ్యాభివృద్ది చేయుటకు వివిధ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నది. మహిళా భివృద్ది కొరకు వడ్డిలేని ఋణాలు,బ్యాంకు ఋణాలు,ముద్రా ఋణాలు రివాల్వింగ్ ఫండ్ వంటి పథకాలను మెప్మా సంస్థ ద్వార ఆర్పిలు అర్హులైన పేద మహిళలకు, స్వయంసహాయక సంఘాలకు ప్రభుత్వ పథకాలను అందజేయడంలో ప్రముఖ పాత్ర పోషిసున్నారు. నిత్యం ప్రజలకు చేరువలొ ఉండి సేవలు చేస్తున్న ఆర్పిలను ప్రభుత్వం పెండింగ్ జీతాలు ఇచ్చి వారిని ఆదుకొవాలని పలువరు వేడుకుంటున్నారు.

## భారంగా కుటుంబపోషణ

### భారంగా కుటుంబపోషణ

జీతాలు లేక కుటుంబాన్ని పోషించడం మరింత భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు సేవలందిస్తున్నామని తమపై కనీసం జాలి,దయ చూపడంలేదని కన్నీరుమున్నీరయ్యారు. ఇప్పటికైనా మాకు పెండింగ్‌లొ ఉన్న జీతాలను చెల్లించి మమ్ముల‌ను ఆదుకోవాలని వేడుకొన్నారు.

# ఏజీపీ పదవికి వన్నె తేవాలి

## - సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఏజీపీగా సమర్ధవంతంగా పనిచేసి ఉత్తమ సేవలను అందించడం ద్వారా ఆ పదవికి వన్నె తేవాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ ఆకాంక్షించారు.సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సహాయ ప్రభుత్వ న్యాయవాది (ఏజిపి) గా శ్రీనివాసుల రేణుకదేవిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శుక్రవారం ఆమె స్థానిక సీనియర్ సివిల్ జడ్జిని కలసి ఆమె బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుగా వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలపై ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి నూతన ఏజీపీ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలైన కేసులలో సంబంధిత అధికారుల నుండి వెంటనే సూచనలు పొంది త్వరితగతిన కేసుల పరిష్కారానికి ఏజీపీ కృషి చేస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏజీపీ రేణుక మాట్లాడుతూ ప్రభుత్వం తనపై అపారమైన నమ్మకాన్ని ఉంచి తనను ఏజీపీగా నియమించిందని అట్టి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితులలోను వమ్ము కానీవ్వనని పేర్కొన్నారు. తన నియామాకానికి సహకరించిన స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ ప్రభుత్వ శాఖలపై న్యాయస్థానంలో దాఖలయ్యే దావాలలో ప్రభుత్వం తరపున ఆమె వాదించవలసి ఉంటుంది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు,న్యాయవాదులు రవి కుమార్,కాల్వ శ్రీనివాసరావు, బుడిగ నరేష్, మోహన్,విజికె మూర్తి,రాఘవరావు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, శంకర్‌నాయక్, వెంకటేష్ నాయక్, మీసాల అంజయ్య పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలాల్లోని సమస్యలు పరిష్కరించాలి




భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణా రాష్ట్రంలోని గురుకులాల్లో రోజుకో విద్యార్థి మరణం కలవర పెడుతున్న తరుణంలో, రాష్టంలోని అన్ని గురుకుల పాఠశాలల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల భవిష్యత్‌కి బాటలు వేయాలని పి.వై. ఎల్. పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని గురుకుల పాఠశాలలో పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్. ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేనంతగా ఈ మధ్య కాలంలో గురుకుల విద్యార్థుల మరణాలు చూస్తున్నామనీ, వీటికి కారణం ఆయా గురుకులాల్లో సరైన వసతులు లేకపోవడమే అని, ఇంత మంది విద్యార్థులు మరనిస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ, సినిమా ఇండస్ట్రీ వైపుకి ప్రజల ద్యాసను మరలిస్తుందని, గురుకులాల్లో పరిస్థితులపై సర్వే సందర్భంగా దేశ్ ముఖిలోని గురుకుల పాఠశాలలో సర్వే చేసి అక్కడి సమస్యలు తెలుసుకున్నామని, హాస్టల్‌కి వార్డెన్ లేక, టీచర్ యే వార్డెన్‌గా మారి, రెండు డ్యూటీలు చేస్తున్నాడని, నైట్ టైం గేట్ వాచ్‌మాన్ లేకపోవడం, పాఠశాల సమయం ఉదయం 7.30లకు ఉండడం వలన దూరం నుంచి వచ్చే ఉపాధ్యాయులు ఉదయం 5గంటలకే బయలుదేరి రావాల్సి వస్తుందని, చీకట్లో వారు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడే ఆక్సిడెంట్లో చనిపోయాడని, కాబట్టి పాఠశాల సమయం 9గంటలకు మార్చాలని, అదేవిధంగా వంట గదికి పైకప్పు సరిగ్గా లేకపోవడంతో కోతులు వంట వస్తువుల్ని పాడు చేస్తున్నాయని టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వంట చేసే వారికి సమయానికి బిల్లులు ఇవ్వడం లేదని, మెస్ కాస్మొటిక్ ఛార్జీలు సరిపోవడం లేదని, ప్రతి సబ్జెక్టుకి సపరేట్ టీచర్ లేరని, కాబట్టి ప్రభుత్వం సినిమా వాళ్ళ సమస్యలు పెద్దది చేసి చూపి, అసలు సమస్యలు పక్క దారి పట్టిస్తున్నారని, ప్రతి ప్రాణం ముఖ్యమైనదే అని, హైదరాబాద్ థియేటర్‌లో చనిపోయిన ప్రాణానికి విలువ ఇస్తూనే, గురుకులాల్లో చనిపోతున్న చిన్నారుల ప్రాణాలకు కూడా ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లోని సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సీఎం క్యాంప్ ఆఫీస్‌కి ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.ఈ.టీ. టీచర్ శ్రీనివాసరావు, కుక్ మోతిలాల్, వాచ్‌మాన్ సతీష్, వెంకటేశ్వర్లు, పోతగళ్ళ నరసింహ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రంలోని లక్ష్మీ కమ్యూనికేషన్స్ అండ్ ఇంటర్నెట్ సెంటర్ ప్రొప్రైటర్ జన్నె బాలరాజు రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని స్వామీ వివేకానంద కూడలిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల నేతలు వస్పరి సుధాకర్, మీస బాల మల్లయ్య, చీర మహిపాల్, బాల్దా సిద్దులు రేగు సిద్దులు, మాయ కోటి రాజు, బైర పాండు, ఎమ్మ బీరప్ప, ఎమ్మ శ్రీను,దయ్యాల శ్రీను, శివ, చేట్కూరి కుమార్, బోడ పట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వాసవిక్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోయేషన్ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాసవిక్లబ్ అధ్యక్షునిగా ఈగ శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఐత కృష్ణసుమంత్, కోశాధికారిగా నకిరకంటి వంశీకృష్ణను ఎన్నుకున్నారు. క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు గెల్లి నరసింహారావు,కార్యదర్శి జూలురు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్,జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కందిబండ శ్రీనివాస్, తడకమల్ల స్వామి,గోళ్ల సుధాకర్, కట్టమూరి మధు,రాచకొండ రవికుమార్, చందా కిషన్, మురారిశెట్టి రమేష్ పాల్గొన్నారు. కాగా నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాగన్నగౌడ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలో బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారి,నక్షత్ర తాబేలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శుక్రవారం ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగ న్నగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ఈవో లక్ష్మణ్‌రావు,అర్చకులు హరీష్ చార్యులు,నాయకులు చింతకాయల రాము, బెల్లంకొండ గురవయ్య, ఆలయ సిబ్బంది కిరణ్ పాల్గొన్నారు.



# భౌతిక గాయానికి నివాళు లర్పించిన పలువురు నాయకులు

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుడిపాటి శేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృత దేహానికి పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, కర్రే వెంకటయ్య, ఎలగల రాజయ్య, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, పడాల శ్రీనివాస్, దేవరుప్పల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 30న తిరుమలగిరి పట్టణ బంద్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండల ప్రజలు బస్ డిపో సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని బస్ డిపో సాధన కమిటి పిలుపునిచ్చింది. శుక్రవారం డిపో సాధన కమిటి ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ కులమతాలకు, రాజకీయ పార్టిలకు అతీతంగా బస్ డిపో ఏర్పాటుకు కోసం పోరాటాలకు సిద్దం కావాలని కోరారు.గతంలొ తిరుమలగిరిలొ ఎర్పాటు కావలసిన డిపోను రాజకీయనాయకుల అశ్రద్ద వల్ల తొర్రూర్ కు తరలించారని అన్నారు. తిరుమలగిరి మండలం వ్యాపార రంగంలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్న బస్ డిపో ఎర్పాటుకు స్థానిక నాయకులు వెనకడుగు వేయడంలో అంతర్యంమేమిటి అని ప్రశ్నింవారు. ఈనెల 29 న తలపెట్టనున్న మహాదర్నాకు నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలొ పాల్గోని విజయవంతం చేయాలని మరియు ఈనెల 30న తలపెట్టిన తిరుమలగిరి పట్టణ బంద్‌లొ వ్యాపారస్తులు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లక్షలాది అమరవీరుల త్యాగాల ఫలితమే వంద సంవత్సరాల వేడుకలు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః లక్షలాది అమరవీరుల త్యాగాల ఫలితమే సిపిఐ నూరు సంవత్సరాల వేడుకలు నిర్వహించుకుంటున్నామని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని రంగాపురంలో సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో రంగాపురం గ్రామం చాలా కీలక పాత్ర పోషించిందని, పోటు యర్రమ్మ, రాఘవయ్యలు అజ్ఞాత జీవితం గడిపినారని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర పుస్తకాలలో కూడా రంగాపురం చరిత్ర నిక్షిప్తమై ఉన్నదని ఆయన అన్నారు. ఈ నెల 30న నల్లగొండలో జరిగే సిపిఐ వంద సంవత్సరాల వేడుకలకు గ్రామం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యక్రమాలు, సానుభూతి పరులు హజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి తిరుగమళ్ల కిరణ్, కట్టా అశోక్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండె లింగరాజు, బాలశౌరీ,సతీష్,నవీన్, రాయప్ప, నాగుల్,రాజశేఖర్, వీరబాబు,బాబు, యల్లయ్య,కళ్యాణి పాల్గొన్నారు.

# చేనేత ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు



హుజూర్ నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన ముశం వెంకటేశ్వర్లను చేనేత ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.జిల్లా కేంద్రంలో ఈ నెల 22వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగిన చేనేత ఐక్య వేదిక జిల్లా కమిటీ సమావేశంలో నూతన చేనేత ఐక్యవేదిక కమిటీనీ రాష్ట్ర కమిటీ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఆ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా ముశం వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. వెంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల శుక్రవారం నియోజకవర్గ పద్మశాలీ సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ,కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# గొప్ప ఆర్థిక సంస్కర్తను దేశం కోల్పోయింది

## – తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి డిసెంబర్ 27 మేజర్‌న్యూస్:– తిరుమలగిరి మండల క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పులమాల వేసి నివాళ్లు ఆర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలొ ఎన్నో ఆర్ధిక సంస్కరణలు చేపట్టిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రదాని మన్మోహన్ సింగ్ అని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులొ కీలక పాత్ర పోషించి మనరాష్ట్ర కళను సాకరం చేసిన దార్శనికుడు ప్రదాని మన్మోహన్ సింగ్ గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో మండ్ఞల అధ్యక్షులు ఎల్సోజు నరేష్,పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, సుంకరి జనార్ధన్,అంబేద్కర్,మూల అశోక్‌రెడ్డి,అబ్బాస్, భాస్కర్,సుధాకర్, వంశి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి క్రీయాశీలక సభ్యత్వం పొందిన వారికి పార్టీలో గుర్తింపు

## చేనమోని రాములు



చింతపల్లి, మేజర్ న్యూస్ : తిథేడు (వెంకటం పేట) గ్రామ 48,49 బిజెపి బూతు అధ్యక్షులుగా బొడ్డు గణేష్, శివర్ల ప్రవీణ్ యాదవ్ నియామకం జరిగింది. నియామక పత్రాన్ని మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, రాష్ట్ర నాయ కులు ధరణి పతి రమణారావు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మాట్లాడుతూ పార్టీలో కనీసం 25 సభ్య త్వాలు చేసి క్రియాశీలక సభ్యత్వం పొందితేనే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర బాధ్యత వరకు అర్హుడు అన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తించుకోవాలని, మండలంలోని సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు క్రియాశీలక సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్జ అభినవ్ గౌడ్, ఐతగోని శివ పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇనిస్పెక్టర్ ఎలగొండ కృష్ణ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కేసు నమోదైన వారు కోర్టుకు వెళ్లి చాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీధర్ రెడ్డి, నరేష్ కుమార్, అనిల్, కోటి, అశోక్, సైదులు, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

### తండ్రి, కొడుకులకు గాయాలు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం తండ్రి కొడుకులకు తీవ్ర గాయాల పాలైన సంఘటన వరంగల్ హైవేపై దీప్తి హొటల్ సమీపంలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం హైదరాబాద్ చంపపేట్‌కు చెందిన బైకెళ్ల జగన్, భార్య పావని (30) మృతిచెందగా, కుమారుడు 3 ఏండ్ల కన్నయ్య, తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం భువనగిరి ఏరియా హాస్పిటల్‌కు తరలించి, పావనిని మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. వీరి కుటుంబ సభ్యులతో యాదగిరిగుట్ట శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో వరంగల్ హైవే దీప్తి హొటల్ వద్ద ఓ గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలం చేరుకొని బాధ్యత కుటుంబాల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ నేత సోమా నేతాజీ కుటుంబాన్ని పరామర్శించిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 43 వార్డుకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు సోమా నేతాజీ భార్య సోమా రజిత ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. మందడి సైదిరెడ్డి, కొండూరు సత్యనారాయణ, భోనగిరి దేవేందర్, హాసన్ సలీం, స్వామి, రవీందర్ రెడ్డి, వివేక్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

## ఇరిగి నాగార్జున మృతి పార్టీకి లోటు

### – నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు గ్రమానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇరిగి నాగార్జున మృతి పార్టీకి తీరని లోటు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం వింజమూరు గ్రామంలో నాగార్జున మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగార్జున కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగి నాగార్జున మృతి బాధాకరం అని ఆయన అన్నారు. నాగార్జున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం మండల నాయకులు దండేటికార్ ప్రసాద్, అరెకంటి రాధాక్రిష్ణ, అరేకంటి జంగయ్య, రమావత్ బిచ్యానాయక్, కోటేష్, మురళీ, విజయ్ ఉన్నారు.

## జిల్లాలో బస్సుల సంఖ్య పెంచాలి


### పాలడుగు ప్రభావతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా లో బస్సుల సంఖ్య పెంచాలి ప్రతి గ్రామానికి బస్సు నడపాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ డిఎం ఆర్టీసీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ బస్టాండులో సంతకాల సేకరణ చేస్తూ ప్రభావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు స్వాగతిస్తున్నాం. అలాగే జిల్లాలోని ప్రతి గ్రామాల్లోకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు గర్భవతిలు స్త్రీలు ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారూ. ముఖ్యంగా మునుగోడు ప్రాంతాల్లో బస్ ప్రయాణం అసౌకర్యంగా ఉందని, నల్గొండ, వయా తాటికల్ బస్సు నడపాలని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ, జిట్ట సరోజ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి ఎస్కే సుల్తానా జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి జంజీరాల ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ





మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ధర్మశాస్త అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడి పూజను నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి మార్కెట్ యార్డు వరకు దీపాలు, అయ్యప్ప స్వామి ఆభరణాలతో పట్టణంలో నగర సంకీర్తన నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. శంకరన్ నం భుద్రి అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పడిపూజ లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. అయ్యప్ప స్వామి దీక్షతో మంచి ఆరోగ్యం, సత్ప్రవర్తన అలవాటు అవుతాయని అన్నారు. గురుస్వామి మజ్జిగ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పడిపూజ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, అయ్యప్ప మాలాదారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ అన్నారు. 18వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె లో ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడుతూ మీ హక్కులు సాధించుకునే వరకు మీ పోరాటంలో మేం వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మె కాలంలో వారి పనులు చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు అంగీకరించవద్దని హెచ్చరించారు. ఒకవైపు మద్దతుని ఇస్తూనే మరోవైపు అధికారుల మాట విని పనులు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్, ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి దామెర బాబురావు, జిల్లా నాయకులు సుధాకర్, డప్పు బిక్షమయ్య, మహారాజ్, పీఆర్టియు అడ్డగూడూర్ మండల ప్రెసిడెంట్ కే.రవీందర్ ప్రధాన కార్యదర్శి వై. యాకస్వామి , స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.యాదగిరి, పి. వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రెటరీ అవుల సైదులు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాండరి, తిరుపతి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎంని కలిసిన ఆనంద్ గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని శుక్రవారం పులివెందులలోని ఆయన నివాసంలో మండలంలోని రాఘువాపురం గ్రామానికి చెందిన బండారి ఆన ంద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి బాసర సరస్వతి అమ్మవారి చిత్రపటం అందజేశారు.

### ప్రతి రైతు భూమికి పూర్తి

# భద్రత కల్పించడం కోసమే భూ భారతి చట్టం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్



మునుగోడు, మేజర్‌న్యూస్ ః ప్రతి రైతు భూమికి పూర్తి భద్రత కల్పించడం కోసమే భూ భారతి చట్టం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు తెచ్చారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల వట్టికోటి శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ఆర్ఓఆర్ చట్టం తీసుకువచ్చిందన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్ట వల్ల లక్షలాది మంది రైతులకు సమస్యలు వచ్చి అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్‌లో చాలా అవకతవకలు జరిగి చాలా మంది రైతులు భూములు కోల్పోయారని అవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వలన రైతుల భూ సమస్యలు తీర్చకపోగా అనేక సమస్యలు తెచ్చిందని ఆరోపించారు. కొత్త చట్టంతో సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఉండటం చాలా సంతోషకరం అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా మేధావులతో చర్చించి సీఎం రేవంత్ రెడ్డి చట్టాన్ని తెచ్చారన్నారు. అనేక ఎళ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలకు తోందరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు తీర్చేలా భూ భారతిని తీసుకురావడం హర్షణీయం అన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జాతీయ రహదారి 167పై రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అధికారులు, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బె ల్లంకొండ గురవయ్య గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గోపాలపురం నుండి బూరుగడ్డకు వెళ్లే యూటర్న్ వద్ద ఎటువంటి వేగనియంత్రణ ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో యువకులు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు పొగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారిపై నేషనల్ హైవే, పోలీస్ అధికారులు వేగ నియంత్రణ ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చే సి ప్రమాదాల నివారణను అరికట్టాలని ఆయన వారిని కోరారు.

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను

# గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేసి ఇండ్లు లేని నిజమైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్ భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గసభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాల ఎంపిక విషయంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ కమిటీ వేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా తమ కార్యకర్తలతో కమిటీలు వేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే నాటి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని ఈ ప్రభుత్వము కూడా అలాంటి విధానాలు అనుసరించకుండ ప్రజలందర్నీ భాగస్వామ్యులు చేయాలని సూచించారు. భువనగిరి జిల్లాలో కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు వెంటనే నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని ప్రాజెక్టు నుండి చౌటుప్పల వరకు వెళుతున్న కాల్వకు ప్రతి గ్రామంలో తూము ఏర్పాటు చేసి ఆయా గ్రామాల చెరువులను నింపితే ఆయా గ్రామాలలోని రైతాంగానికి సాగునీరుకు ఉపయోగపడుతుందని అన్నారు. భువనగిరి మండల పరిధిలో 10 గ్రామాల గుండా కాల్వ వెళ్తున్నదని ఇప్పటికైనా అధికారులు ఆయా గ్రామాలకు తూములు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. భువనగిరి పట్టణ పరిధిలోని బైపాస్ నుండి వెళ్తున్న జాతీయ రహదారి ప్రభుత్వ ఐటిఐ దగ్గర కృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతోపాటు వివిధ గ్రామాలకు వెళ్ళుచున్న ప్రయాణికులు తరచుగా ప్రమాదాలకు రోడ్డు దాటుతూ గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 30, 31 తేదీలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నామని ఈ దీక్షలు ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని

# గాంధీ విగ్రహానికి వినతి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మాజీ సర్పంచ్‌లు మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మన్నె పద్మారెడ్డి, గోదల ప్రభాకర్, యాకరి రేణుక నర్సింగ్ రావు, మట్ట బాలమణి సుదర్శన్ గౌడ్, రమావత్ రాములు నాయక్, నోముల ఎల్లారెడ్డి, వస్పరి పారిజాత మహేష్, మాజీ వార్డ్ సభ్యులు పర్షమోని జ్యోతి, లక్ష్మి సత్తయ్య ఉన్నారు.



# అలుగుబెల్లి భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ మరణించడంతో మాడ్గులపల్లిలోని నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్, మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సూదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కొండూరు సత్యనారాయణ, బోనగిరి దేవేందర్, వెన్న శ్రవణ్ రెడ్డి గడ్డం ప్రభాకర్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

### అయ్యప్ప స్వామి దేవాలయంలో

# ఘనంగా కళశాభిషేకం



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం 1246 కలశాలతో స్వామివారికి భక్తుల స్వహస్తాలతో స్వామివారికి సహస్ర కళశాభిషేకం బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ప్రధాన తాంత్రికర్యులు దివ్య కరకమలములచే, వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలతో అత్యంత వైభవోపేతంగా మండల పూజలు ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీ సుదర్శన హెూమం పూర్ణాహుతి, ధ్వజ అవరోహణము, మైసి సంవారము, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అయిత రాములు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయ దశరథ కౌన్సిలర్ రత్నపురం బలరాం, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బుక్క శ్రీనివాస్ , బెల్దే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, గురు స్వామి కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, చీకటిమల్ల రాములు గురుస్వామి,పాలకుర్తి వేణుమాధవ్, అయితే శ్రీనివాస, మంచుకొండ వినోద్, పసుపు నూరి నాగభూషణం, గాద శ్రీనివాస్, చింత రవి, రావుల శ్రీధర్,చందా మహేందర్ గుప్తా, కొడిత్యాల నాగరాజు, తన్నీరు శ్రీనివాస, జిల్లా వెంకటరమణ, ఎర్రం రాజు, పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టు దుర్మార్గపు చర్య

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ ఉద్యమకారుడు, ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నామని శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు,అరాచకాలను ప్రశ్నిస్తున్నందుకు కక్షగట్టి కుట్రపూరితంగా అక్రమ కసులతో వేధించడం అన్యాయన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం వ్యక్తికి రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడ మే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయకుండా అసహనంతో ప్రతిపక్ష పార్టీల నాయకులను తిడుతూ అక్రమ కేసులు పెడుతూ భయపెట్టి పాలన చేస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. గులాబీ సైనికులకు కేసులు, జైళ్లు కొత్తకావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు.

### మాజీ ప్రధాని

# మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళులు



చిలుకూరు, మేజర్‌న్యూస్ : గ్రామ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోందు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్ర శేఖర్, సిపిఐ గ్రామ కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజినేయులు, మాజీ సర్పంచ్ కొడారు బాబు, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి గంగిరెడ్డి నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడారు గురవయ్య గారు, పాలకేంద్రం చైర్మన్లు సురగాని యాదగిరి, పిల్లుట్ల కనకయ్య, గంగిరెడ్డి సైదిరెడ్డి, మహిళా నాయకురాలు సాగి ఉమా, సీపీఐ నాయకులు సిరాపురపు శ్రీనివాసరావు, ఏఐఎఫ్‌వై జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, ఎస్సీ సెల్ నూకపంగు గురవయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు కొండ నరేష్, ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు నూకపంగు మణికంఠ,రామాలయ చైర్మన్ పొందూరు రమేష్, కాంగ్రెస్ సిపిఐ సీనియర్ నాయకులు భద్రంరాజు పిచ్చయ్య, దొడ్డ నాగేశ్వరరావు, సిరాపురపు బిక్షం, కస్తూరి సైదులు,గోగుల భద్రి, కస్తూరి సత్యం, కందుకూరి శ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట :** భారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం



పట్ల రాజాపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలలో దేశానికి ఎనలేని కృషి చేశారని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మరణం భారతదేశంలో తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ విట్టల్ నాయక్, బాలరాజు,బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్, నమిల కేదారి గౌడ్, కల్లెం పాండు, రాంజీ నాయక్, మేడిశెట్టి సురేష్, రేగు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

**పాలకవీడు :** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ మృతి బాధాకరమని



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్‌వి సుబ్బారావు అన్నారు.శుక్రవారం మండలంలోని జాన్‌పహడ్ గ్రామంలో మనోహ్మన్‌సింగ్ మృతి పట్ల ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక రాజనీతిజ్ఞుడు,భారతదేశాన్ని క్లిష్ట పరిస్థితులలో కాపాడిన నేత, తెలంగాణఉద్యమాన్ని గౌరవించిన వ్యక్తి అన్నారు.మనోహ్మన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, బొల్లగాని సుబ్బుగౌడ్, రమేష్, ఉబ్బపెల్లి మల్లేష్, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

**దామరచర్ల :** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి దివంగత మనోహ్మన్‌సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియడారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మనోహ్మన్‌సింగ్ మృతి పట్ల వారు ప్రగాడ సంతాపాన్ని



వ్యక్తం చేసి మనోహ్మన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనోహ్మన్‌సింగ్ రాజకీయం, ఆర్థిక రంగాలలో చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమన్నారు. తన సానుకూల ఆలోచనలతో, ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని ప్రపంచపటంలో ఉన్నతస్థాయికి తీసుకవెళ్లడం లో మనోహ్మన్‌సింగ్ పాత్ర ఎంతో గొప్పదని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** భారత మాజీ ప్రధాని ఆర్థిక మార్గదర్శి మన్మోహన్ సింగ్ దార్శనికత







ఎప్పటికి ఆదర్శ ప్రాయామే అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి అన్నారు. మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో రాజీవ్ స్మారక భవనంలో నల్ల బ్యాడ్జీలు ధరించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శుక్రవారం నివాళులర్పించారు. దేశం గోప్పనేతను కోల్పోయిందని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఒకరు అని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవ ఆయన రాజకీయం జీవితం వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గురువు మార్గదర్శిని కోల్పోయాము అన్నారు. అపార జ్ఞానం సమగ్రతతో మన్మోహన్ సింగ్ దేశాన్ని నడిపించారని తెలిపారు. ఆర్థికశాస్త్రంలో ఆయన లోతైన అవగాహన దేశానికి స్పూర్తి అని అన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి అని కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మునుగోడు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మొగుదాల రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్లు కామిశేట్టి శైలజ భాస్కర్, కోహెడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పాశం సంజయ్ బాబు, కంది భూపాల్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గుడ్డేటి యాదగిరి, మాచర్ల సంతోష్, అచ్చయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతి భారతదేశ ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావులు అన్నారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మనోహ్మన్‌సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మనోహ్మన్‌సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివారెడ్డి, అరుణ్ కుమార్‌దేశ్‌ముఖ్, అజీజ్‌పాషా, శ్రీనివాస్, సుబ్బరాజు, ముక్కంటి,రాము,అమర్ నాథ్‌రెడ్డి, వీరారెడ్డి, సత్యనారాయణ, మల్లయ్య, వీరబాబు, శివ,ఉపేందర్, అనీఫ్, వీరయ్య, సావిత్రి,గోవిందరావు, రాము పాల్గొన్నారు.



**కనగల్ :** భారత మాజీ ప్రధాన మంత్రి,ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల



మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ ఆర్థికవేత్తని ఆయన సేవలను కొనియాడారు.ఆర్థిక సంస్కర్త,రెండు సార్లు ప్రదాన మంత్రి పదవిని చేపట్టారని, ఆయన 100 రోజుల పని దినాలను కల్పించి పేదలకు ఉపాది కల్పనలో కీలఖ పాత్ర పోషించారని ,పివి నర్సింహ్మారావు కాలంలో ఆర్థిక మంత్రిగా పదవి బాద్యతలను చే పట్టారని గుర్తుచేసారు.1991లో నూతన ఆర్థిక విదానంను ప్రవేశ పెట్టి దేశ ఆర్థిక పటిష్టతకు కృషిచేసిన మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింగు సునిత కృష్ణయ్యగౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యుడు హఫీజోద్దీన్,కూసుకుంట్ల రాజరెడ్డి,నాగరాజు, పందుల రాజు,సింగం పెద్దులు,రాయల శ్రవన్,పగిడిపాటి సత్తయ్య, జానయ్యగౌడ్, అంజయ్యగౌడ్,పెదగోని శంకరయ్య,నక్క వెంకన్న,చిలకరాజు వెంకన్న,నర్సింగు వెంకటేశం, కోమ్ము యాదయ్య,దుబ్బ దేవేందర్,రఫీ,వెంకన్న,శేఖర్ పాల్గొన్నారు.

**మునుగోడు :** భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి



ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పోందితూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించి చిత్ర పటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా దేశానికి సేవలందించరన్నారు. సుధీర్ఘకాలం పాలించిన ప్రధాన మంత్రుంలో మన్మోహన్ సంగ్ ఒకరిని ఆయన సేవలను కోనియాడారు. 1991 నుంచి 1996 వరకు పివి కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా పని చేశారన్నారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ప్రణాళిక సంఘం చైర్మన్‌గా ఆర్బీఐ గవర్నర్‌గా ప్రధాని సలహా దారుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్‌గా వంటి బాధ్యతలు నిర్వహించరాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి వేసిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, ఒబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి లింగయ్య, మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్,పాలకూరి యాదయ్య, ఎస్సీ సెల్ మునుగోడు మండల అధ్యక్షులు గాదేపాక అంజయ్య, ఎండీ అన్వర్, కుంభం చేన్నా రెడ్డి, సోమగోని రమేష్, సాగర్ల లింగ స్వామి, ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు, జిట్టగోని యాదయ్య, చలిచీమల యాదగిరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** తిరుమలగిరి మున్సిపాల్టి కేంద్రంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టి నాయకులు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పులమాల వేసి నివాళ్లు ఆర్పింవారు. అనంతరం కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధానిగా మన్మోహన్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని గుర్తుచేశారు. పేదవాడి అభ్యున్నతి కోసం విధ్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహారభద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక చట్టాలను తిసుకువచ్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి జనార్దన్, జుమ్మిలాల్, అంబేద్కర్, మూల అశోక్‌రెడ్డి, సుధాకర్, వంశి, రాములు, లింగయ్య గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.



సూర్య



# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



దామరచర్ల,మేజర్‌న్యూస్‌ః గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియూ మండల కార్యదర్శి బైరం దయాన ంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ముందు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ సిఐటియూ మండల కమిటీ ఆధ్వర్యంలో మొదటిరోజు టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, జీవోనె ం.51 సవరించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు వాడపల్లి శ్రీరాములు, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు జైరుద్దీన్, సైదులు, బంటు నాగయ్య, జోలమ్మ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామపంచాయతీ వర్కర్స్



అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో టోకెన్ సెమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శ్రీను, మండల కార్యదర్శి గుడ్డేటి పాపయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందీశ్వర్లు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ 34 రోజు సమ్మె చేసిన వేతనాలు వేస్తామని సమస్యలు తీరుస్తామని మాటలు నీటీ మూటలు అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికి కనీస వేతనం అమలు చేయడంలో సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైందని వాపోయారు. ప్రభుత్వం కనీస వేతనం 26000 ఇవ్వాలని, జీవో నెంబర్ 51 సవరించాలని, అర్హులైన కార్మికులందరి రెగ్యులర్ చేయాలని, 7 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కార్మికలందరికీ నిత్యవసరాలు, ఇవ్వాలని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెక్క ప్రమీల, ఎర్ర పెంటమ్మ, బోయ అనసూయ చంచల లక్ష్మమ్మ, కమలమ్మ, రాములు, రామచంద్రం, గణేష్, శ్రీను, యాదయ్య, వెంకన్న, జంగయ్య, పద్మ. తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు




వెంటనే పరిష్కారం చేయకపోతే సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు హెచ్చరించారు. శుక్రవారం భువనగిరిలో సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు టోకెన్ సమ్మె చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. గ్రామపంచాయతీ కార్మికులు సంవత్సరాల తరబడిగా గ్రామాలలో ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పారిశుద్ధ్య కార్మికులుగా కారోబార్గా వాటర్ మిలన్‌గా పనిచేస్తున్నారని ప్రభుత్వాలు మారిన పార్టీలు మారిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో చేతులు రావడం లేదని గత ప్రభుత్వం ఆయాంలో అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భం లో నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే గ్రామపంచా యతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేస్తామని ఇప్పుడున్న ప్రభుత్వం అసమార్థ ప్రభుత్వమని మీ సమస్యలు పట్టించుకోవడంలేదని అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వచ్చి సంవత్సరం గా వస్తున్న ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని చిత్తశుద్ధితో వెంటనే గ్రామపంచా యతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పెరుగుతున్న ధరలు కనుక్కోణంగా జీవో నెంబర్ 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయా లని ఐడెంటి కార్డులు ఇవ్వాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని అధికారుల వేధింపులు ఆపాలని పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆన్లైన్లో పేరు లేని కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి, నాయకులు ఐలయ్య, శంకర్, ఎల్లేష్, కోటిష్, మహేందర్, అనిత, పద్మ పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ గ్రామ



పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామపం చాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం శనివారం టోకెన్ సమ్మెలు నిర్వహించడం జరుగుతుందన్నారు శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద టోకెన్ నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా రాష్ట్రంలో కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ జీవో 51 సవరణ మల్టీ పర్పస్ విధానం రద్దు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని రెండవ పిఆర్సి లోకి కార్మికులను తీసుకోవాలని పిఎస్ఐపీఎఫ్ అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించడం చాలా బాధాకరం వారు 1932లో జన్మించి 2024 మరణించడం సుమారు 92 సంవత్స రాలు వృద్ధాప్యంలో అనారోగ్యంతో మరణించారు 1991లో ఆర్థిక శాఖ మంత్రిగా 2004 నుండి 2014 వరకు ప్రధానిగా చేశారు దేశ ఆర్థిక మాన్యాన్ని కాపాడారు ఇలాంటి నాయకుడు చనిపోవడం దేశానికి చాలా లోటాన్ని నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ మండల అధ్యక్షులు ఎల్లంకి స్వామి బండారు నరసింహ శ్రీశైలం లలిత పుష్పమ్మ పెంటమ్మ హేమలత జహంగీర్ శ్రీరాములు లక్ష్మయ్య చంద్రమ్మ భాను సుధా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా జరగాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఏకపక్షంగా ఏర్పాటైన ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దుచేసి, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపికచేసి, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకోసం ప్రజలు సంవత్సర కాలంగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా గ్రామ సభల్లో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, కాని ఇండ్లులేని పేదలకు అవి సరిపోవని అన్నారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలని, ఇంటిస్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వారికి కూడ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలన్నారు. రేషన్ కార్డులు లేక పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైంది తప్ప, సంవత్సర కాలంగా ఒక్కరికి కూడ రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. అర్హులందరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# కేజీబీవీలో తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులు

## మండల విద్యాధికారి బోయిని లింగయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తుంగతుర్తి యందు భౌతిక శాస్త్రం మరియు ఆంగ్లము తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా గలవు. వీరికి నెలకు 18 వేల రూపాయల వేతనము ఇవ్వబడును, విద్యా అర్హతలు సంబంధించిన సబ్జెక్టులో డిగ్రీ మరియు బీఈడీ లు ఉండవలెను, పీజీ చేసిన వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి బోయిని లింగయ్య కోరినారు.

# టీఎస్ యుటిఎఫ్ మహాసభలు విజయవంతం చేయండి

## మధుసూదన్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 6వ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఈనెల 28, 29, 30 తేదీలలో జరుగుతున్నట్లు మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల విద్యాధికారి నోముల యాదగిరిని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మిని, సంధ్యారాణిని, యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు బి. పాండరయ్య, ఉపాధ్యక్షులు ఏ.యాదగిరి, ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, కోశాధికారి మహేశ్వరం సురేష్, విజయేందర్ పాల్గొన్నారు.


# శ్రీ లక్ష్మీ మోటార్స్ హీర్ షో రూమ్‌కి బెస్ట్ సర్వీస్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అవార్డు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో 2024- 25 సంవత్సరానికి గాను బెస్ట్ సర్వీస్ కస్టమర్ ఎక్స్పీరియన్స్ అవార్డు ను స్థానిక శ్రీ లక్ష్మీ మోటార్స్ హీరో షో రూమ్ నిర్వాహకులు మెట్టు మంగేష్,మెట్టు గణేష్ లు హీరో కంపెనీ తెలంగాణ స్టేట్ హెడ్ బేద్ ప్రకాష్, టీఎస్ఎం శ్రవ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సహకరించిన తమ కస్టమర్ దేవుళ్ళకు, శ్రేయోబిలాశులకు కృతజ్ఞతలు తెలిపారు.


సూర్య
28-12-2024 శనివారం

# ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచివున్న ప్రమాదం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని మున్సిపాలిటి కార్యా లయానికి అనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు, తీగలతో నిండి ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదం పొంచివున్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ పోయినప్పుడు ఆన్ ఆఫ్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని, వర్షం వచ్చినప్పుడు విద్యుత్ షాక్ తగిలే ప్రమాదముందన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మీద ఉన్న పిచ్చిమొక్కలు, చుట్టూ ఉన్న తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# గౌరీజీ యువ పురస్కార్ అవార్డు అందుకున్న ప్రపూర్ణ కిషోర్‌రెడ్డి




గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః గౌరీజీ యువ పురస్కార్ అవార్డును మండలంలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కందుల ప్రపూర్ణకిషోర్‌రెడ్డి దంపతులు నేషనల్ లేబర్ ఇనిస్టిట్యూట్ చీఫ్ అడ్వైజర్ ప్రజ్ఞా పరాండే చేతుల మీదుగా అందుకున్నారు. ఈ నెల 25వ తేదీన సిద్ధిపేటలో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా గౌరీజీ యువ పురస్కార్ అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దశాబ్ధాకాలంగా వీరు స్థాపించిన ఆశ్రీ సొసైటీ తరపున సామాజిక సేవలో భాగంగా అన్న, వస్త్రదానాలు, నిత్యవసర సరుకులు,పేద విద్యార్థులకు చదువు, వైద్యానికి ఆర్థిక సహాయం వంటి పలు రకాల సేవలందిస్తున్నందుకు గాను అవార్డును పొందారు. అవార్డు కింద రూ. 50వేల నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందచేశారు. అవార్డు రావడం పట్ల గ్రామస్తులు అనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# త్రిబుల్ ఆర్ బాధితులకు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలి

చౌటుప్పల్.మేజర్ న్యూస్.ః చౌటుప్పల్ మండల త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు మాజీ బిజెపి అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కలిసి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ని ఓఆర్ఆర్ నుండి 28 కి.మీ బుదులుగా 40 కిలోమీటర్లకు మార్చాలని వినతి పత్రం అందజేశారు. త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వలన చౌటుప్పల్ భువనగిరి, గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని హెచ్ఎండీఏ పరిధిలో గల ప్లాట్లు ఇండ్లు కూడా నష్టపోతున్నామని గతంలో మా భూములను వివిధ రకాల గవర్నమెంట్ ప్రాజెక్టులకు కోల్పోయామని, ఇప్పుడు మళ్ళీ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో ఉన్న భూమిని కోల్పోతున్నామని తమ .జీవనోపాధిని కోల్పోయి రోడ్డు మీద పడుతున్నామని విన్నవించుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ గతంలో ప్రియాంక గాంధీ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా త్రిబుల్ ఆర్ బాధిత రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, దక్షిణ భాగములాగా ఉత్తరభాగం కూడా 40 కిలోమీటర్లకు మార్చాలని అన్నారు. అలైన్మెంట్ గురించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి అలైన్మెంట్‌ని మార్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని అని చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి, నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, రాములు గౌడ్, చింతల ప్రభాకర్ రెడ్డి, బోమ్మిరెడ్డి, ఉపేంద్ర రెడ్డి, ఏసిరెడ్డి, దామోదర్ రెడ్డి, జాల నర్సింహ్మా యాదవ్, జాల వెంకటేష్ యాదవ్, గుండె బోయిన గాలయ్య యాదవ్, వేణు యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

## పైల్ల గణపతి రెడ్డి




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః గ్రామ పంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి,వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల్ల గణపతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గ్రామపం చాయతీ సిబ్బంది టోకెన్ సమ్మె ప్రారంభించారు. అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పైల్ల గణపతి రెడ్డి,సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు జరగబోయే కలెక్టర్ కార్యాలయం దర్నాను గ్రామపంచాయతీ కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60వేల మంది కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి,వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని,గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి,ప్రజల ఆరోగ్యాన్ని గ్రామాలను కాపాడుతున్న పారిశుద్ధ్యకార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడాలని కనీసం 26వేల రూపాయలు అమలు చేసి పదవీ విర మణ అయినవారికి 10లక్షల సౌకర్యం కల్పించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 51ని సవరించాలని గ్రామపంచాయతీ కార్మికుల మెడపై ఉరితాడులా మారిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. 9500 కనీస వేతనంగా నిర్ణయించి అమలు చేస్తుంటే ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తన పదవీ కాలం గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కారిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్,మండల అధ్యక్షుడు పాశం బాలయ్య, రమేష్, పోచయ్య, లింగమ్మ, జంగమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ, యాదమ్మ,నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిష శాస్త్రం ద్వారా ఎన్నికలలో పోటిచేసే

# అభ్యర్థుల గెలుపు ఓటములు స్పష్టంగా తెలయజేయగల ప్రజ్ఞాశాలి



జ్యోతిష శిరోమణి కూరెళ్ళ నరసింహాచారి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః జ్యోతిష శాస్త్రాన్ని అధ్యయనం చేసే ప్రారంభం నుండి పరిశోధనాత్మకంగా ఫలితాలు తెలియజేసి పలువురు జ్యోతిష పండితుల నుండి ప్రశంసలు అందుకున్నారు. కూరెళ్ళ నర్సింహ్మాచారి జ్యోతిష శాస్త్రం నేర్చుకునే క్రమంలోనే పరిశోధనాత్మకంగా ఫలితాలు తెలియజేసి "జ్యోతిష నిపుణులుగా తన ప్రాంతంలో పిలువబడుచున్నారు. 2019 లో స్థానిక సంస్థల ఎన్నికలలో పలువురి అభ్యర్థుల గెలుపు ఓటములు స్పష్టంగా తెలయజేసారు. ప్రొఫెసర్ డా.ఎన్. విఆర్‌వి రాజా ఆధ్వర్యంలో ఉన్న జేకేఆర్ అస్ట్రో రీసర్చ్ ఫౌండేషన్ ద్వారా నక్షత్ర నాడీ సిద్ధాంతం మీనా 2 పద్ధతిలో యోగ సంస్కృత యూనివర్సిటీ ఫ్లోరిడా నుండి జ్యోతిష శాస్త్ర ఎం.ఏలో యూనివర్సిటీ మూడో ర్యాక్ సాధించారు. ప్రస్తుతం జేకేఆర్ ఆస్ట్రో రీసర్చ్ ఫౌండేషన్ ద్వారా జ్యోతిష యోగ శాస్త్రం యూనివర్సిటీ ఫ్లోరిడా ద్వారా " విద్యా" అనే అంశం పై పిహెచ్‌డి పరిశోధకులుగా చేస్తున్నారు. ప్రో. డా.రాజా ప్రతిపాదించిన " నక్షత్ర ప్రశ్నా లగ్నం " పద్ధతి ద్వారా మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూల్ అక్టోబర్ 3న వెలువడుతుందని సెప్టెంబర్ 14న తెలియజేసి అందరిని ఆశ్చర్యపరిచారు. కూరెళ్ళ నర్సింహ్మా చారి తనను సంప్రదించిన సమయమును బట్టి సంప్రదించిన వ్యక్తి యొక్క ఎన్నికలలో గెలుపు ఓటములు స్పష్టంగా తెలియజేయగలరు. 2023లో జరిగన తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో 40 నియోజకవర్గాల్లో పోటీచేసిన అభ్యర్థులను పరిగణలోకి తీసుకుని ఆయా నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారో నోట్ చేసి ఫలితాల కంటే ముందే సన్నిహితులకు తెలయజేసారు. వచ్చిన ఫలితాలలో నర్సింహ్మాచారి చెప్పిన ఫలితాలు సరిపోవడంతో సన్నిహితులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసారు. ఎన్నికల ఫలితాలపై ఎక్కడ బహిరంగంగా చెప్పకుండా వివాదాలకు దూరంగా ఉంటారు. జ్యోతిష శాస్త్రంలో నర్సింహ్మాచారి కృషికి జేకేఆర్ ఆస్ట్రో రీసర్చ్ ఫౌండేషన్ వారు జ్యోతిష ప్రవీణ, జ్యోతిష విశారద, జ్యోతిష శిరోమణి మొదలగు అవార్డు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమీతి చౌటుప్పల్ వారు క్రోధి నామ ఉగాది పురస్కారంతో, విశ్వకర్మ సంఘం నార్కట్‌పల్లి వారు విశ్వకర్మ భగవానుని యాజ్ఞమహాత్సవం సందర్భంగా ఘనంగా సత్కారం చేశారు. చౌటుప్పల్ పట్టణంలో జ్యోతిష కార్యాలయం ఏర్పాటు చేసికొని నిత్యం జ్యోతిష పరిశోధనలో వుండే నర్సింహ్మాచారి జ్యోతిష శాస్త్రం సమాజాన్ని మేలుకొలువుగా సత్యం ధర్మం పరిరక్షణ కోరకు సమాజ చైతన్యం కోరకు జ్యోతిష శాస్త్రం ఉపయోగపడాలనేదే తన లక్ష్యమని తెలయజేశారు.

# పెయింటింగ్ వర్క్ చేసే ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : పెయింటింగ్ వర్క్ పనిచేసే ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తప్పకుండా తీసుకోవాలని పెయింటింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు వీరమల్ల యాదగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కార్మికులు అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి లేబర్ కార్డు బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పోలేపాక శీను, ఇరుగు మధుకర్, మల్సూర్, నరేష్, సైదులు, శీను, లియాకర్ తదితరులు పాల్గొన్నారు.

